ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.01.2026 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.
2. భారత్, జర్మనీలు ఈరోజు 19 కీలక అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి.
3. భారత్ ఈ నెల 14 నుండి న్యూఢిల్లీలో జరిగే 28వ కామన్వెల్త్ స్పీకర్లు ప్రిసైడింగ్ అధికారుల సదస్సుకి ఆతిథ్యం ఇవ్వనుంది.
4. భారత వాతావరణ శాఖ దట్టమైన పొగమంచు కురుస్తుందని పేర్కొంటూ రాజ స్తాన్ కు ఎరుపు రంగు హెచ్చరిక, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లకు నారింజ హెచ్చరిక జారీ చేసింది.

-------------------------------

**PM-VBYLD 2026**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి యువ ఆవిష్కరణలు తిలకించి, వారితో ముచ్చటించారు. రెండో ఎడిషన్‌లో జరుగుతున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ - భారత యువతకు, జాతీయ నాయకత్వానికి మధ్య నిర్మాణాత్మక సంభాషణను సులభతరం చేయడానికి రూపొందించబడిన ఒక జాతీయ వేదిక. ఈ నెల 9 నుండి జరుగుతున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026లో దేశవ్యాప్తంగా వివిధ స్థాయిలలో 50 లక్షల మందికి పైగా యువత పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**SHIVRAJ- VBYLD**

యువ నాయకులు - నిబద్ధత క్రమశిక్షణతో పెద్ద లక్ష్యాలను సాధించాలని కేంద్ర వ్యవసాయం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో ప్రసంగిస్తూ మంత్రి.... అంకితభావం, దూరదృష్టి, అంతర్గత నాయకత్వ బలం యువత ముఖ్యమైన లక్షణాలుగా కలిగి ఉండాలని అన్నారు.

**NSD**

---------------------------

**INDIA - GERMANY MoU SIGN**

భారత్, జర్మనీలు ఈరోజు 19 కీలక అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఎనిమిది ప్రధాన ప్రకటనలు చేశాయి. ఈరోజు గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ఈ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ద్వైపాక్షిక, రక్షణ, పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి ఉమ్మడి ప్రకటన వాణిజ్యం, పెట్టుబడులను బలోపేతం చేయడానికి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఫోరం ఏర్పాటు ఇందులో ఉన్నాయి. సమావేశం తర్వాత ఛాన్సలర్ మెర్జ్‌తో సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రసంగించిన ప్రధానమంత్రి మోదీ - సహ-అభివృద్ధి, సహ-ఉత్పత్తిపై దృష్టి సారించిన రక్షణ పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో రెండు దేశాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని చెప్పారు.

**S/B-PM MODI**

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి మాట్లాడుతూ.. జర్మన్ ఛాన్సలర్ భారత పర్యటనతో రెండు దేశాల మధ్య ఒక పటిష్టమైన బంధం ఏర్పడిందని అన్నారు.

**S/B-VIKRAM MISRI**

**NSD**

---------------------------

**RABI CROPS-JAN**

ఈ నెల 9వ తేదీ నాటికి రబీ పంటల మొత్తం సాగు విస్తీర్ణం 644 లక్షల హెక్టార్లకు పైగా చేరిందని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే మొత్తం సాగు విస్తీర్ణం 17 లక్షల హెక్టార్లకు పైగా పెరిగిందని ఆ శాఖ తెలిపింది. 334 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో గోధుమలు, 21 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి సాగు చేశారని పేర్కొంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే, ఈ ఏడాది పప్పుధాన్యాలను 136 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేశారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా, శ్రీ అన్న, చిరుధాన్యాల సాగు 55 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో జరిగింది. నూనెగింజల సాగు విస్తీర్ణం 96 లక్షల హెక్టార్లను దాటింది.

**NSD**

---------------------------

**BIRLA - CSPOC**

భారత్ వచ్చే బుధవారం నుండి న్యూఢిల్లీలో జరిగే 28వ కామన్వెల్త్ స్పీకర్లు ప్రిసైడింగ్ అధికారుల సదస్సుకి ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నెల 16వ తేదీ వరకు జరిగే ఈ మూడు రోజుల సదస్సులో 60కి పైగా కామన్వెల్త్ దేశాలు, పాక్షిక స్వయం ప్రతిపత్తి గల పార్లమెంటుల స్పీకర్లు ప్రిసైడింగ్ అధికారులు పాల్గొంటారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా... మొదటి రోజు కార్యనిర్వాహక మండలి సమావేశం జరుగుతుందని, 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సదస్సును ప్రారంభిస్తారని తెలియజేశారు. పార్లమెంటులో కృత్రిమ మేధస్సు వినియోగం, పాల్గొనేవారి మధ్య ఉత్తమ పద్ధతులు వినూత్న ఆలోచనలు పంచుకోవడం, పార్లమెంటు సభ్యులపై సామాజిక మాధ్యమ ప్రభావం, పార్లమెంటుపై ప్రజలకు అవగాహన పెంపొందించడం, ఎంపీల భద్రత, ఆరోగ్యం, శ్రేయస్సు వంటి అంశాలపై సదస్సులో చర్చిస్తారని ఓం బిర్లా వివరించారు.

**S/B – OM BIRLA**

**NSD**

---------------------------

**SHAH - YOUTH DAY**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పౌరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించవద్దనే సందేశాన్ని ఇచ్చే స్వామి వివేకానంద ఆలోచనలు, యువతలో కర్తవ్య నిష్ఠను దేశభక్తిని మేల్కొల్పుతున్నాయని, తద్వారా వికసిత భారత నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. స్వామి వివేకానంద దేశ యువతను భారతీయ జ్ఞానం, సంప్రదాయం, తత్వశాస్త్రం ఆధ్యాత్మికతతో అనుసంధానం చేశారని, వాటి ఖ్యాతిని ప్రపంచ వేదికల వరకు తీసుకెళ్లారని ఆయన కొనియాడారు. రామకృష్ణ మిషన్ ద్వారా స్వామి వివేకానంద సామాజిక సేవలో ఉన్నతమైన ఆశయాలను నెలకొల్పారని మంత్రి తెలిపారు.

**NSD**

---------------------------

**REV. DAY ISRO-PSLV-C62**

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ఈ ఉదయం ప్రయోగించిన **PSLV-C62 (64వ మిషన్)** లో సాంకేతిక లోపం తలెత్తింది. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (EOS-N1) మరో 14 వాణిజ్య పేలోడ్‌లను మోసుకెళ్తున్న ఈ రాకెట్, మూడవ దశ (PS3 stage) ముగిసే సమయంలో అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంది. ఇస్రో ఛైర్మన్ **డాక్టర్ వి. నారాయణన్** మాట్లాడుతూ.. పిఎస్ఎల్వి (PSLV) అనేది రెండు ఘన (solid) రెండు ద్రవ (liquid) దశలతో కూడిన నాలుగు దశల వాహక నౌక అని వివరించారు. మూడవ దశ ముగిసే వరకు వాహనం పనితీరు ఆశించిన విధంగానే ఉందని ఆయన తెలిపారు. అయితే, మూడవ దశ ముగింపు సమయానికి వాహనం యొక్క **'రోల్ రేట్స్' (roll rates)** లో స్వల్పంగా ఎక్కువ అస్థిరత గమనించామని, దానివల్ల విమాన ప్రయాణ మార్గంలో (flight path) మార్పు చోటుచేసుకుందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**IMD-DAY**

ఈరోజు దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని రాజ స్తాన్ కు ఎరుపు రంగు హెచ్చరిక, . హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లకు నారింజ హెచ్చరిక భారత వాతావరణ శాఖ జారీ చేసింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, చండీగఢ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో దట్టమైన పొగమంచు ఉంటుందని పేర్కొంది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**JOSHI - IRENA**

అభివృద్ధి ఆశయాలతో రాజీ పడకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి అంతర్జాతీయ సహకారం అందించాలని మన దేశం పిలుపునిచ్చింది. నిన్న యూఏఈలోని అబుదాబిలో జరిగిన **16వ IRENA (ఇంటర్నేషనల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఏజెన్సీ) అసెంబ్లీ**లో కొత్త పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి **ప్రల్హాద్ జోషి** ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన పరివర్తనకు అపూర్వమైన పెట్టుబడి సహకారం అవసరమని మంత్రి పేర్కొన్నారు. మన దేశం తన అనుభవాన్ని, సంస్థాగత సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడానికి అన్ని సభ్య దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని జోషి తెలిపారు.

**NSD**

---------------------------

**SANJIO EP-I 12-01-2025**

**PM-VBYLD 2026**

Prime Minister Narendra Modi is attending the concluding session of Viksit Bharat Young Leaders Dialogue (VBYLD) 2026 in New Delhi this evening. On the occasion, the Prime Minister also visited the exhibition and interacted with young leaders to know their innovation and ideas. During the programme, Prime Minister will also release Essay Compilation for

VBYLD 2026, comprising selected essays authored by young participants on India’s developmental priorities and long-term nation-building goals. The Viksit Bharat Young Leaders Dialogue, now in its second edition, is a national platform designed to facilitate structured engagement between India’s youth and national leadership. The Dialogue aligns with the Prime Minister’s Independence Day call to engage one lakh youth in politics without political affiliations and provide them a national platform to make their ideas for Viksit Bharat, a reality. Viksit Bharat Young Leaders Dialogue 2026, being held from 9th to 12th January, has witnessed participation from over 50 lakh youth across the country at various levels. The young leaders converging at the national-level championship have been selected through a rigorous, merit-based three-stage selection process, comprising a nationwide digital quiz, an essay challenge, and state-level vision presentations.

**SAKLEN/1756**

**SANJIO EP-I 12.01.2026**
**RABI CROPS-JAN**

Ministry of Agriculture and Farmers Welfare has informed that the overall coverage of Rabi crops has reached more than 644 lakh hectare area as of 9th of this month. The Ministry said that Rabi crops have recorded robust growth, increasing the total area by more than 17 lakh hectare over the last year. It added that the wheat was sown over 334 lakh hectare area, while rice was grown in more than 21 lakh hectare area. The Ministry further said that pulses have been sown over 136 lakh hectare area, compared to nearly 133 lakh hectare area during the corresponding period of last year. Meanwhile, Shri Anna and Coarse Cereals have witnessed sowing of more than 55 lakh hectares. The area cultivated with Oilseeds crossed over 96 lakh hectares.

**<<<>>> ARZOO/SHIVANG/ 1755 HRS**

**SANJIO 12-01-2025**
**SHIVRAJ- VBYLD**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan encouraged young leaders to pursue large goals with commitment and discipline. Addressing the Viksit Bharat Young Leaders Dialogue today in New Delhi, the Minister highlighted that dedication, focus, and inner

strength are essential attributes of leadership. He further underscored the importance of purposeful living and collective responsibility in nation-building.

During the interaction, young leaders presented their ideas, policy perspectives, and grassroots innovations across thematic areas, including Building a Sustainable and Green Viksit Bharat and Enhancing Productivity through Smart and Sustainable Agriculture.

**NITIKA/DRISHTI/1554 HRS**

**INDIA - GERMANY MoU SIGN**

India and Germany today signed 19 key Memoranda of Understanding (MoUs) and made eight major announcements. It includes a Joint Declaration of Intent to strengthen bilateral defense industrial cooperation and the establishment of a Chief Executive Officers' Forum to bolster trade and investment.

The MoUs were inked and announcements were made following high-level meeting between Prime Minister Narendra Modi and German Chancellor Friedrich Merz at Mahatma Mandir in Gandhinagar today.

Addressing a joint press conference with Chancellor Merz after the meeting, Prime Minister Modi said, both nations signed a declaration in order to strengthen defense industrial cooperation, focused on co-development and co-production.

**[S/B-PM MODI ON DEFENCE-24 SECS]**

Mr Modi underscored that the two nations are unanimous in their fight against terrorism.

The Prime Minister said, the bilateral trade between India and Germany has reached its highest level ever, surpassing the 50 billion dollar mark.

Speaking during a media briefing, Foreign Secretary Vikram Misri said, Germen Chancellor's visit to India witnessed a significant engagement between the two countries.

A major highlight was the announcement of visa-free transit for Indian passport holders through Germany, alongside a new framework for the recruitment of Indian healthcare professionals.

**[S/B-VIKRAM MISRI ON HEALTH CARE-21 SECS]**

**GAURAV DP-I 12.01.2026**

**IMD-DAY**

India Meteorological Department (IMD) has issued a red colour warning for dense to very dense fog conditions in Rajasthan today. IMD also issued an orange alert for dense fog over Himachal Pradesh and Uttar Pradesh today. According to the IMD, dense fog will prevail over Jammu and Kashmir, Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Chandigarh, Haryana, Rajasthan, Delhi, Bihar, Sub Himalayan West Bengal and Sikkim during the next two to three days. Meanwhile, the met department has said that Tamil Nadu, Puducherry and Karaikal are expected to receive heavy rainfall today.

**VISHNU/ARZOO/1326 HRS**

**GAURAV 12.01.2026**

**BIRLA - CSPOC**

India will host the 28th Conference of Speakers and Presiding Officers of the Commonwealth (CSPOC) in New Delhi from Wednesday. The three-day Conference, which will continue till 16th of January, will bring together Speakers and Presiding Officers from over 60 Commonwealth countries and semi-autonomous Parliaments. Addressing the media in New Delhi, Lok Sabha Speaker Om Birla said, on the first day, the meeting of the Executive Council will be held. He informed that Prime Minister Narendra Modi will inaugurate the Conference on 15th January. Mr Birla said, various sessions will be held during the Conference on topics including Use of Artificial Intelligence in Parliament, sharing of best practices and innovative ideas among the participants, Social media's impact on Parliamentarians, Enhancing public understanding of Parliament and Security, health and Wellbeing of MPs.

**(Byte - Om Birla)**

**Anand/1335 HRS**

**REV. DAY ISRO-PSLV-C62**

The 64th mission of the PSLV-C62, carrying an Earth Observation Satellite (EOS-N1) and 14 other commercial payloads, encountered an anomaly toward the end of the PS3 stage after its launch from the Satish Dhawan Space Centre in Sriharikota this morning. ISRO Chairman Dr. V. Narayanan

said that the PSLV is a four-stage launch vehicle with two solid stages and two liquid stages. He said that the performance of the vehicle up to the end of the third stage was as expected. However, close to the end of the third stage, a slightly higher disturbance in the vehicle's roll rates was observed, followed by a deviation in the flight path. He added that the data is currently being analysed. Earlier, the 64th mission lifted off, marking a crucial flight for the 44.4-metre-tall, four-stage PSLV-C62 rocket. The PSLV was carrying an Earth observation satellite along with 14 other commercial payloads for both domestic and overseas customers.

**SHAH - YOUTH DAY**

Union Home Minister Amit Shah today paid tributes to Swami Vivekananda on his birth anniversary and extended greetings to all citizens on National Youth Day. Mr Shah said that Swami Vivekananda's thoughts, which convey the message of not stopping until one achieves the goal, are awakening a sense of duty and patriotism among the youth and are accelerating the building of a developed India. He said, Swami Vivekananda connected the youth of the country with India's knowledge, tradition, philosophy, and spirituality, and carried its reach to global platforms. The Minister said that, through the Ramakrishna Mission, Swami Vivekananda also established ideals of social service.

**Pralhad Joshi**

India has called for international cooperation to support developing countries in scaling up renewable energy capacity without compromising development aspirations. Minister for New and Renewable Energy Pralhad Joshi made the remarks at 16th IRENA Assembly in Abu Dhabi, UAE yesterday. The minister noted that the global energy transition will require unprecedented investment and cooperation. Mr Joshi stated that India stands ready to share its experience, institutions and technical expertise and to work closely with all member countries.